సంపుటి :02 సంచిక :100 పేజీలు :04 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

గురువారం 05, జూన్ 2025

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 36

## కొండా సురేఖకు అస్వస్థత



- సెక్రటేరియట్ లో కళ్లుతిరిగి కిందపడిన మంత్రి
- వెంటనే వైద్య చికిత్స.. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు

02



## సన్న బియ్యం పంపిణీ చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

02



## సుదీర్ఘంగా క్యాబినెట్ సమావేశం

మధ్యాహ్నం 3 నుంచి రాత్రి వరకు సాగిన చర్చ

04



### మావోయిస్టు పార్టీ అగ్రనేత

# సుధాకర్ ఎన్‌కౌంటర్

### దండకారణ్యంలో మళ్లీ తుపాకుల మోత

- ఇంద్రావతి నేషనల్ పార్క్ లో ఎదురుకాల్పులు
- పార్టీలో కీలక నేతగా సుధాకర్‌కు గుర్తింపు
- మావోయిస్టు ఉద్యమంలో నాలుగు దశాబ్దాల పయనం
- ఆయన తలపై రూ.40 లక్షల రివార్డు
- స్వస్థలం ఏపీలోని ఏలూరు జిల్లా ప్రగడవరం

02



మావోయిస్టు పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతున్నది. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ జాతీయ కార్యదర్శి, చీఫ్ కమాండర్ నంబాల కేశవరావు మృతిచెందగా, తాజాగా మరో ఎదురుదెబ్బతగిలింది. బీజాపూర్ జాతీయ పార్క్ లో గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో పార్టీ అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ అలియాస్ తెంటు లక్ష్మీనరిసింహాచలం మృతిచెందారు. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంద్రావతి టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేతల సంచారం ఉన్నట్లు పక్కా సమచారం అందుకున్న పోలీస్ ఉన్నతాధికారులు ఆ ప్రాంతంలో భారీగా డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్(డీఆర్జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్టీఎఫ్), సీఆర్పీఎఫ్, కోబ్రా భద్రతా దళాలను మోహరింపజేశారు. భద్రతా దళాలు దట్టమైన అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు తారసపడి కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులకు దిగారు. ఇరువర్గాల మధ్య సుమారు అరగంట పాటు భీకరపోరు జరిగింది. జవాన్ల ధాటికి తాళలేని మావోయిస్టులు కాల్పులు జరుపుతూ అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత సుధాకర్ మృతదేహాన్ని గుర్తించారు. ఘటనా స్థలంలో మావోయిస్టులకు సంబంధించిన ఆయుధ సామగ్రిని పెద్దఎత్తున స్వాధీనం చేసుకున్నారు. సుధాకర్ తలపై రూ. 40 లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు.

–అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

## మల్లంపల్లికి రాష్ట్ర ఉత్తమ జీపీ అవార్డు

అక్షరదర్బార్, ములుగు:ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ టీపీసీబీలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నుంచి గురువారం ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పోలు రాజు రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు స్వీకరించారు.




02

## 'కాళేశ్వరం' కుంగుబాటుపై విచారణ

- 6న పీసీ ఘోష్ కమిషన్ ఎదుటకు ఈటల
- 9న హరీశ్‌రావు, 11న కేసీఆర్
- రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా విచారణ

04



## ఆసుపత్రిలో చేరిన ఎమ్మెల్యే గోపీనాథ్

- ఆరోగ్య పరిస్థితి తీవ్ర విషమం
- గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో మాగంటికి చికిత్స



03

# కనుమరుగైన పోలీస్ కళాబృందాలు

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: నిరుద్యోగ యువత చెడు మార్గాల వైపు పయనించకుండా, నక్సలిజంపై ఆకర్షితులు కాకుండా ఉండడానికి 2000 సంవత్సరంలో పోలీసు ఉన్నతాధికారులు ప్రజల్లో అవగాహన కలిగించేందుకు పల్లెల్లో పోలీస్ కళాకారుల ద్వారా సమావేశాలు ఏర్పాటుచేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మూఢనమ్మకాలు, మద్యం, గుడుంబా, వరకట్న నిషేధం, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, భూతగాదాలు, గుట్కా, మట్కా, డ్రగ్స్, కళాశాలల్లో ర్యాగింగ్ పై, అత్యాచారాలు, హత్యలు, తదితర సామాజిక రుగ్మతలపై పోలీసు కళాకారులు పాటలు రాస్తూ, పాడుతూ గ్రామాల్లో ప్రజలను పోలీసు కళాబృందాలు చైతన్యపరిచేవి. కాలక్రమేనా గత రెండు మూడేళ్లుగా పోలీస్ కళా బృందాలను రద్దు చేసారు. దీంతో గ్రామాల్లో అవగాహన లేక యువత మత్తుమందు, డ్రగ్స్, పేకాట, హత్యలు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే పోలీస్ కళా బృందాలను పునఃప్రారంభించి గతంలో మాదిరిగా గ్రామాల్లో పోలీస్ కళాకారుల ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి జనం సన్మార్గంలో నడిచేందుకు పాటు పడాలని ప్రజానీకం పోలీసు ఉన్నతాధికారులను వేడుకుంటుంది,

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**వైద్యాధికారిణి డాక్టర్ రుబీనా**

అక్షర దర్బార్, భీమదేవరపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రుబీనా అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వంగర ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని, ఇంటి పరిసరాల్లో పండ్లు,పూలు, నీడనిచ్చే మొక్కలు నాటాలన్నారు.





## ప్రశాంత వాతవరణంలో
# బక్రీద్ జరుపుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతియుత వాతవరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో గురువారం శాంతి (పీస్) కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ట్రై సిటి పరిధిలోని వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో సీపీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ పరంగా పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ముఖ్యంగా పోలీస్ బందోబస్తు నిర్వహణకు తీసుకోవాల్సిన కార్యచరణ ప్రణాళికను పోలీస్ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజి వాకడే మట్లాడూతు పండుగ వేళ జంతు వ్యర్థాలను తరలించేందుకు ఉదయం నుంచే ఎక్కువ సంఖ్యలో మున్సిపల్ వాహనాలను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, నందిరాం నాయక్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట దర్గా పీఠాధిపతి, తెలంగాణ హజ్ కమీటీ చైర్మన్ ఖుస్రూపాషా, తెలంగాణ ఆర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మతో పాటు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరక్టర్, ఇన్ స్పెక్టర్లు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మల్లంపల్లికి రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు

అక్షరదర్బార్, ములుగు: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ టీపీసీబీలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నుంచి గురువారం ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పోలు రాజు రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు స్వీకరించారు.



గ్రామంలో తడి చెత్త పొడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువు తయారీలో భాగంగా మల్లంపల్లి గ్రామపంచాయతీకి రాష్ట్రంలో ఉత్తమ అవార్డును ఇవ్వడం జరిగింది. గ్రామంలో స్వచ్ఛదనం, పచ్చదనంలో భాగంగా మొక్కలు పెంచినందుకు, ప్లాస్టిక్ రీయూస్ చేసినందుకు గాను రాష్ట్రంలో మూడు గ్రామపంచాయతీలకు ఉత్తమ పంచాయతీ అవార్డును ప్రకటించారు.

# కొండా సురేఖకు అస్వస్థత

- సెక్రటేరియట్‌లో కళ్లుతిరిగి కిందపడిన మంత్రి కొండా
- వెంటనే వైద్య చికిత్స.. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో గురువారం మధ్యాహ్నం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ సమావేశానికి వెళ్తున్న సమయంలో అస్వస్థతకు గురై కుప్పకూలారు. అప్రమత్తమైన సెక్రటేరియట్ సిబ్బంది ఆమెను వైద్యనిపుణుడి వద్దకు తరలించారు. బీపీ, షుగర్ స్థాయులు పెరగడం వల్లే ఆమె కళ్లు తిరిగి కిందపడ్డారని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు.

# సన్న బియ్యం పంపిణీ చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



అక్షరదర్బార్, ధర్మసాగర్: ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులకు అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని 17వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాళ్ల బియ్యం వచ్చాయి, ఎంత పంపిణీ చేశారు, ఏయే సమయంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు, కొత్త రేషన్ కార్డులు ఎన్ని వచ్చాయి, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పుల కార్డులు ఉన్నాయా అని డీలర్ కందుకూరి కమలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాప్ కు వచ్చిన బియ్యం బస్తాలను పరిశీలించారు. రేషన్ బియ్యం తీసుకునేందుకు వచ్చిన కార్డుదారులతో కలెక్టర్ మాట్లాడారు. గత నెలలో వచ్చిన సన్న బియ్యన్ని తీసుకున్నారా, ఎన్ని కిలోలు తీసుకున్నారు, సన్న బియ్యం ఎలా ఉన్నాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అందజేయాలన్నారు. ఆమె వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మావోయిస్టు పార్టీ
# అగ్రనేత సుధాకర్ ఎన్‌కౌంటర్

- దండకారణ్యంలో మళ్లీ తుపాకుల మోత
- ఇంద్రావతి నేషనల్ పార్కులో ఎదురుకాల్పులు
- పార్టీలో కీలక నేతగా సుధాకర్ కు గుర్తింపు
- మావోయిస్టు ఉద్యమంలో నాలుగు దశాబ్దాల పయనం
- ఆయన తలపై రూ.40 లక్షల రివార్డు
- స్వస్థలం ఏపీలోని ఏలూరు జిల్లా ప్రగడవరం



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: మావోయిస్టు పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతున్నది. ఇటీవల ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో పార్టీ జాతీయ కార్యదర్శి, చీఫ్ కమాండర్ నంబాల కేశవరావు మృతిచెందగా, తాజాగా మరో ఎదురుదెబ్బతగిలింది. బీజాపూర్ జాతీయ పార్క్ లో గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో పార్టీ అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ అలియాస్ తెంటు లక్ష్మీనరిసింహాచలం మృతిచెందారు. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంద్రావతి టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో మావోయిస్టు పార్టీ అగ్రనేతల సంచారం ఉన్నట్లు పక్కా సమచారం అందుకున్న పోలీస్ ఉన్నతాధికారులు ఆ ప్రాంతంలో భారీగా డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్(డీఆర్జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్టీఎఫ్), సీఆర్పీఎఫ్, కోబ్రా భద్రతా దళాలను మోహరింపజేశారు. భద్రతా దళాలు దట్టమైన అటవీప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు తారసపడి కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులకు దిగారు. ఇరువర్గాల మధ్య సుమారు అరగంట పాటు భీకరపోరు జరిగింది. జవాన్ల ధాటికి తాళలేని మావోయిస్టులు కాల్పులు జరుపుతూ అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత సుధాకర్ మృతదేహాన్ని గుర్తించారు. ఘటనా స్థలంలో మావోయిస్టులకు సంబంధించిన ఆయుధ సామగ్రిని పెద్దఎత్తున స్వాధీనం చేసుకున్నారు. సుధాకర్ తలపై రూ.40 లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు.

**- మరికొందరి కోసం గాలింపు..**

దండకారణ్యంలో కూంబింగ్ ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతూనే ఉందని బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ప్రకటించారు. ఎన్ కౌంటర్ లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావుతో పాటు మరికొందరు కీలక నేతలు ఉన్నట్లు తెలిసింది. తమపై జరుగుతున్న మారణకాండపై నిరసన వ్యక్తం చేస్తూ మావోయిస్టు పార్టీ ఈ నెల 10న భారత్ బంద్ చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈలోపే ఎన్ కౌంటర్ చోటుచేసుకుని సుధాకర్ వంటి అగ్రనేత మృతిచెందడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బగానే చెప్పాలి.

**- నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు పార్టీలో..**

సుధాకర్ స్వస్థలం ఏపీలోని ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. సుధాకర్ నాలుగు దశాబ్దాల నుంచి మావోయిస్టు పార్టీ ఉద్యమంలో కొనసాగుతున్నారు. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో జరిగిన శాంతిచర్చలకూ ఆయన ప్రాతినిధ్యం వహించారు.

# ఎమ్మెల్యే రేవూరిని కలిసిన మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్



అక్షర దర్బార్, పరకాల : పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గండె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని హనుమకొండలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యే నూతన కమిటీ అధ్యక్షుడు గండె వెంకటేశ్వర్లు, శివాజీ, ఎర్ర లక్ష్మణ్ లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల వ్యాపారస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆసుపత్రిలో చేరిన ఎమ్మెల్యే గోపీనాథ్

- ఆరోగ్య పరిస్థితి తీవ్ర విషమం
- గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో మాగంటికి చికిత్స

అక్షరదర్బార్, హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (62) తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు. గుండె సంబంధిత సమస్యతో మధ్యాహ్నం మాగంటి గోపీనాథ్ గురువారం హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ను వెంటనే ఐసీయూకు తరలించి వైద్యులు చికిత్స ప్రారంభించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కృష్ణారావు, ముఠా గోపాల్, వివేకానంద, ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్, ఇతర నాయకులు గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి చేరుకున్నారు. మాగంటి గోపీనాథ్ ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారని హరీశ్ రావు తెలిపారు. ప్రస్తుతం చికిత్స కొనసాగుతోందని, ఆయన క్షేమంగా రావాలని హరీశ్ రావు ఆకాంక్షించారు. మాగంటి గోపీనాథ్ ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ సభ్యునిగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన టీడీపీ తరపున, 2018, 2023లో బీఆర్ఎస్ తరపున గెలుపొందారు.





## పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలి

**ఎంపీడీఓ ఎన్.శ్రీనివాస్**

అక్షర దర్బార్, మల్హర్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్నీ గ్రామ ప్రత్యేక అధికారి, మండల ఎంపీడీఓ ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లుగా గ్రామపంచాయితి కార్యదర్శి పి.సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో వారు మొక్కలను నాటి, ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

**పరకాల తహసీల్దార్ విజయలక్ష్మి**



అక్షర దర్బార్, పరకాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు గురువారం పరకాల మండలం నాగారం గ్రామంలో తహసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుల నుండి 118 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మాట్లాడుతూ భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్డ్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తామని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. రైతులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అశోక్ రెడ్డి, ఎంపీ ఎస్ఓ కుమారస్వామి, రెవిన్యూ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**దుగ్గొండి మండల స్పెషల్ ఆఫీసర్ జి అనసూర్య**



అక్షర దర్బార్, దుగ్గొండి : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దుగ్గొండి మండల స్పెషల్ ఆఫీసర్ జి అనసూర్య అన్నారు. గురువారం దుగ్గొండి మండల వ్యాప్తంగా పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాపురం గ్రామపంచాయతీలో జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి జి అనసూయ,ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి పాల్గొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యతగా తీసుకొని ప్లాస్టిక్ నివారణ చేయాలను పిలుపు నిచ్చారు. అనంతరం స్మశాన వాటిక వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ దయ్యాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, హార్టికల్చర్ ఆఫీసర్ జ్యోతి, మార్కెట్ డైరెక్టర్ హింగే రామారావు, అంగన్వాడీ టీచర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## చిన్నారినీ ఆశీర్వదించిన పీసీసీ సభ్యుడు రామానంద్

అక్షర దర్బార్, నర్సంపేట : పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరి సంధ్య-మురళీ దంపతుల కుమార్తె చిన్నారి బైరి యశస్విని నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, దామెర పూర్ణచందర్, సంగెపు తేజతదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

అక్షరదర్బార్, వెంకటాపురం(నూగూరు): అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికి పోతున్న మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన వంకాయల పెద్ద సమ్మక్క, గుద్దేటి లక్ష్మీ కుటుంబాలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు మంచెర్ల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి బట్ట నాగేందర్ 25 కిలోల బియ్యం, రూ.3000 ఆర్థిక సాయం అందించి ఆపదలో అండగా నిలిచారు. ఇరు కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్న విషయాన్ని తెలుసుకున్న దాతలు కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబాలను ఆదుకోవడం పట్ల గ్రామస్తులు దాతలను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోలం సుధాకర్, కొక్కురి రాజు, మంచెర్ల నాగరాజు, బట్ట వెంకటేశ్వర్లు, సోలం సతీష్, బంద రాములు, కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో ప్లాస్టిక్ నిషేధం

- **ప్రతిఒక్కరూ 3 మొక్కలు నాటాలి**
- **సీఎండీ ఎన్.బలరాం**

అక్షర దర్బార్, హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం. అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయంతో పాటు సింగరేణిలోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ సీఎండీ ఎన్. బలరాం తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్ మెంట్లలో ప్లాస్టిక్ బాటిల్స్, ప్లేట్లను నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. అధికారులు, కార్మికులు, ఉద్యోగులు దీనికి సహకరించాలని సీఎండీ బలరాం కోరారు. సింగరేణివ్యాప్తంగా 19 వేల మొక్కలను నాటామని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలన్నారు. సింగరేణి సంస్థకు ఒడిశాలోని నైనీ బొగ్గు గని ఉన్న అంగుల్ ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, అక్కడ పెద్దఎత్తున మొక్కలు నాటనున్నట్లు తెలిపారు.





# 'కాళేశ్వరం' కుంగుబాటుపై విచారణ

- **6న పీసీ ఘోష్ కమిషన్ ఎదుటకు ఈటల**
- **9న హరీశ్‌రావు, 11న కేసీఆర్**
- **రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా విచారణ**



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: గత ప్రభుత్వంలో ఆర్థికశాఖ మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్ శుక్రవారం కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు అంశంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట బహిరంగ విచారణకు హాజరుకానున్నారు. అలాగే నాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు ఈనెల 9న, నాటి సీఎం కేసీఆర్ 11వ తేదీన బహిరంగ విచారణకు హాజరు కానున్నారు. ఈ ముగ్గురూ విచారణకు హాజరవుతుండటం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈటల రాజేందర్ ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. ఆ పార్టీ నుంచి ఎంపీగా కూడా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన కేసీఆర్, హరీశ్‌రావును కలిసే అవకాశం లేదని, ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్ కమిషన్ ఎదుట ఏం చెప్తారోననే ఆసక్తి సర్వత్రా నెలకొన్నది. ఇప్పుడాయన విచారణలో ఏం వెల్లడిస్తారనేది సస్పెన్స్‌గా మారింది. జస్టిస్ ఘోష్ కమిషన్ ప్రాజెక్ట్ కుంగుబాటుపై ఇప్పటికే 400 పేజీల నివేదికను సిద్ధం చేసి సర్కార్‌కు అందజేసేందుకు సిద్ధమైంది. ఆ నివేదిక ఇవాళో రేపో బయటకు వస్తుందని అందరూ భావిస్తున్న తరుణంలో కమిషన్ కేసీఆర్, హరీశ్, ఈటలకు విచారణ నోటీసులిచ్చింది.

# ఇందిరమ్మ ఇంటి కోసం కాళ్లు మొక్కిన మహిళ

అక్షరదర్బార్, భీమదేవరపల్లి : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సాయి గార్డెన్ లో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. కొప్పూరు గ్రామానికి చెందిన ఓ నిరుపేద మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినప్పటికీ ఇందిరమ్మ కమిటీకి చెందిన వాళ్లు తీసుకున్నట్లు ఆ మహిళ ఆవేదన వెల్లుబోసుకుంది. దీంతో అధికారుల కాళ్లు పట్టుకొని కన్నీరు మున్నీరుగా విలపించింది. ఆ మహిళకు ఇల్లు రాలేదని ఆవేదనతో అధికారుల కాళ్లు మొక్కితే ఓ కాంగ్రెస్ నాయకుడు ఆ మహిళకు ఇందిరమ్మ ఇల్లు వచ్చినా రాకుండా చేయాలి అనడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అసహనం వ్యక్తం చేశారు.



# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుకోవాలి

అక్షర దర్బార్, చిట్యాల : ఈనెల ఏడో తారీఖున జరగబోయే ముస్లింల పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం చిట్యాల పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఈశ్వరయ్య గారి ఆధ్వర్యంలో అందరు మత పెద్దలతో పీస్ మీటింగ్ జరిగినది ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ సమాజంలో హిందూ ముస్లింలు అన్నదమ్ములు వలె కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలని సూచించారు ఈ సందర్భంగా వచ్చిన హిందూ ముస్లింల మత పెద్దలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు అడ్వాన్స్గా తెలియజేశారు ఈ సమావేశంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజమహమ్మద్ మజీద్ కమిటీ సభ్యులు సలీం జలీల్ శంకర్ సురేష్ రాజేష్ పాల్గొన్నారు.



# సుదీర్ఘంగా కేబినెట్ సమావేశం

**- మధ్యాహ్నం 3 నుంచి రాత్రి వరకు సాగిన చర్చ**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్‌లోని సచివాలయంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి సుదీర్ఘంగా కేబినెట్ మీటింగ్ నిర్వహించారు. సాయంత్రం 3 గంటలకు సీఎం అధ్యక్షతన ప్రారంభమైన సమావేశం రాత్రి వరకు సాగింది. కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. రైతు భరోసా విడుదల చేసే తేదీ, గోదావరిపై ఏపీ నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్, కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికపై ప్రధానంగా చర్చ సాగినట్లు తెలుస్తోంది. ఉద్యోగుల డీఏ, సమస్యలపైనా కొంత చర్చ జరిగినట్లు తెలిసింది. విద్యాశాఖలో అడిషినల్ డైరెక్టర్ పోస్టు, ఇతర విభాగాల్లో 16 పోస్టులు అడిషినల్ పోస్టులు, ఫ్యాప్సికి పన్ను మినహాయింపు, హ్యామ్ రోడ్స్ తదితర అంశాలపైనా చర్చించనున్నట్లు సమాచారం. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులపై కూడా చర్చించినట్లు తెలిసింది.

# పార్టీ నేతలతో మీనాక్షి సమీక్ష

## ఉమ్మడి జిల్లా నుంచి హాజరైన కాంగ్రెస్ నేతలు

అక్షరదర్బార్, హైదరాబాద్: వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నేతలతో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ గురువారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పార్టీ నేతలు దొమ్మటి సాంబయ్య, శ్రీనివాస్, ప్రకాష్ రెడ్డి తదితర నేతలు సమావేశానికి హాజరైనట్లు తెలిసింది. పార్టీకి సంబంధించి అనేక అంశాలపై మీనాక్షి నటరాజన్ తమ పార్టీ నేతలతో సమీక్ష జరిపినట్లు సమాచారం.



# బాలికపై హత్యాయత్నం

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన కుమారస్వామి, రాధ వివాహేతర సంబంధానికి అడ్డు పడుతుందని, రాద తన బిడ్డను చంపాలనే ఉద్దేశంతో అందుకు కుమారస్వామి ఆ బాలికను శారీరకంగా లొంగదీసుకోవాలని ప్రయత్నించగా వినకపోవడంతో ఆ ఇద్దరు కలిసి రాధ బిడ్డపై హత్యా ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. కుమారస్వామి, రాధపై హత్యాయత్నం, పోక్సో చట్టంకి సంబంధించి పలు సెక్షన్లలో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఇద్దరిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915